**WANTED REPORTERS**

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

రెండు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకుని ప్రజల గొంతుకై కొనసాగుతున్న మనం తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు విలేకరులు కావలెను. స్థానిక సమస్యలపై అవగాహన కలిగి తెలుగు భాషపై పట్టున్నవారు సంప్రదించగలరు..

కావలసిన జిల్లాలు

విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, మన్యం (పార్వతీపురం)

పైన పేర్కొన్న జిల్లాలకు వాటి పరిధిలోని మండలాలకు రిక్రూట్మెంట్ జరుగుతుంది.

ఆసక్తి కలవారు సంప్రదించగలరు

విలేకరులు కావలెను (కాంటాక్ట్ ఇమీడియెట్లీ)

ఎం.వి.ఎస్.జి. తిలక్, ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో చీఫ్

e-mail id : journalist.tilak03@gmail.com

సంప్రదించాల్సిన నెంబరు : 94945 24365

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం...

ఉమ్మడి

## ఉత్తరాంధ్ర జిల్లాలు

సోమవారం | 30 | మార్చి | 2026 పేజీలు : 12


2వ పేజీలో

## అభివృద్ధిని చూడలేక అసత్య ప్రచారాలు చేస్తున్న వైకాపా



2వ పేజీలో

## ఏపీలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం


3వ పేజీలో

## క్రికెట్ బెట్టింగ్లకు పాల్పడే వారిపై ఉక్కు పాదం

- అత్యాశకు పోయి జీవితాలను నాశనం చేసుకోవద్దు : జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా


2వ పేజీలో

## మంగళగిరిలో ఘనంగా టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- పాల్గొన్న ముఖ్యమంత్రి, ఐటీ శాఖ మంత్రి


2వ పేజీలో

## విశాఖ జిల్లా కలెక్టర్ గా ముత్తంబకు అభిషిక్త్ కిషోర్


3వ పేజీలో

## ఘనంగా టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


3వ పేజీలో

## గ్యాస్ సిలిండర్ల పంపిణీ పేరుతో మోసం..కేసు నమోదు

# మంగళగిరిలో ఘనంగా టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఒకటి తరువాయి** **మంగళగిరి , మార్చి 29 ( మనం ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో చీఫ్ ) :** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తో కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, టీడీపీ కోసం అహర్నిశలు కష్టపడిన కార్యకర్తలే ఈ సభకు అసలైన అతిథులని పేర్కొన్నారు. అనేక సంక్షోభాలు, సవాళ్లను ఎదుర్కొని పార్టీ నేడు సగర్వంగా నిలబడిందంటే అది కార్యకర్తల చెమట, క్రమశిక్షణ వల్లే సాధ్యమైందన్నారు. “కార్యకర్తే అధినేత” అనే నినాదాన్ని నిజం చేస్తూ సామాన్య కార్యకర్తలను గౌరవించడం టీడీపీ గొప్పతనానికి నిదర్శనమని చెప్పారు. ఎన్టీఆర్ ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అదే స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్తున్నారని, సామాన్యులకు రాజకీయ అధికారం కల్పించిన ఘనత టీడీపీదేనని స్పష్టం చేశారు.ఒక సాధారణ కార్మిక నేత బిడ్డనైన తనకు ఈ స్థాయి కల్పించిన పార్టీ టీడీపీయేనని గుర్తుచేసుకుంటూ, కార్యకర్తలే పార్టీకి ఊపిరి అని పేర్కొన్నారు. లోకేష్ గారి నాయకత్వంలో ‘స్వర్ణాంధ్ర’ లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి, 2029లో విజయపతాకాన్ని ఎగురవేసేలా అందరూ సిద్ధం కావాలని ఆకాంక్షించారు.

# ఏపీలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు

**ఒకటి తరువాయి** **అమరావతి / విశాఖపట్నం ( మనం ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో చీఫ్ ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఆదివారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.

**బదిలీ అయిన అధికారులు – కొత్త పోస్టింగ్‌లు:**

సగిలి షాన్ మోహన్ (ఐఏఎస్ 2013): కాకినాడ జిల్లా కలెక్టర్‌గా ఉన్న ఈయనను ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా బదిలీ చేశారు.దినేష్ కుమార్ ఏ.ఎస్. (ఐఏఎస్ 2013): అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌గా ఉన్న ఈయనను ఏపీ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించారు. సి.ఎం. సాయికాంత్ వర్మ (ఐఏఎస్ 2015): ఈయనను గుంటూరు జిల్లా కలెక్టర్ ఉ జిల్లా మేజిస్ట్రేట్‌గా నియమించారు. ముత్తంబకు అభిషిక్త్ కిషోర్ (ఐఏఎస్ 2015): ఈయనను విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఉ జిల్లా మేజిస్ట్రేట్‌గా బదిలీ చేశారు. ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ (ఐఏఎస్ 2015): విశాఖ కలెక్టర్‌గా ఉన్న ఈయనను కాకినాడ జిల్లా కలెక్టర్‌గా నియమించారు. తమీమ్ అన్సారియా ఏ. (ఐఏఎస్ 2015): ఈమెను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌గా నియమించారు.నిశాంతి టి. (ఐఏఎస్ 2017): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఉన్న ఈమెను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు.

**అదనపు బాధ్యతలు:**

కోనసీమ జిల్లా కలెక్టర్ బదిలీ నేపథ్యంలో, తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు ఆ జిల్లా జాయింట్ కలెక్టరే కలెక్టర్ బాధ్యతలను (ఎఫ్ ఏసి) నిర్వహిస్తారని జీవోలో పేర్కొంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ పేరుతో విడుదలైన జి.ఓ.ఆర్ టి. నం.675 విడుదల చేశారు.

# అభివృద్ధిని చూడలేక అసత్య ప్రచారాలు చేస్తున్న వైకాపా

**- దొంగ పత్రికలు, దొంగ ఛానళ్ల ద్వారా అసత్య ప్రచారాలు**
**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**ఒకటి తరువాయి** **కోటబొమ్మాళి , మార్చి 29 ( మనం న్యూస్ ) :** వైకాపా పార్టీ పుట్టుకే పచ్చి అబద్దాల పార్టీ అని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక దొంగ పత్రికలో దొంగ ఛానల్లో ద్వారా అసత్య ప్రచారాలు చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కేంద్రాపురం నాయుడు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిని చూడలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని వైకాపా నాయకులపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్ వద్ద జరిగిన పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దొంగ పత్రికలు, దొంగ ఛానళ్లతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని, జిల్లాను ఉద్ధరించామని చెప్పే సీనియర్ నాయకులు వాస్తవాలు మాట్లాడాలని అన్నారు. జిల్లా అభివృద్ధిని అడ్డుకోవడమే చోటా నాయకుల పని అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ హయాంలో భావనపాడులో మంజూరు చేసిన పోర్టును మూలపేటకు మార్చి ఏమి సాధించారో ప్రశ్నించారు. గత ఐదేళ్లలో 22 శాతం పనులు మాత్రమే చేశారని అన్నారు. లక్ష కోట్లు దోచుకున్న జగన్ రెడ్డి, 18 నెలలు జైలులో ఉండి ‘ఒక్క అవకాశం’ అంటూ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 18 నెలల్లో 75 శాతం పైగా పోర్టు పనులు పూర్తి చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కృషి ఫలితంగా రహదారి సౌకర్యం కోసం 384 ఎకరాల ఉప్పు భూములను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 99 సంవత్సరాల లీజుకు ఇచ్చిందని అన్నారు. 2014 -2019 మధ్యకాలంలో వంశధార ప్రాజెక్టుకు రూ.600 కోట్లు మంజూరు చేసి, నిర్వాసితులకు పరిహారం అందించి 96 శాతం పనులు పూర్తి చేశామని తెలిపారు. మిగిలిన 4 శాతం పనులు గత ప్రభుత్వం పూర్తి చేయలేదని విమర్శించారు. జూన్ నాటికి వంశధార ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని తెలిపారు. జిల్లా అభివృద్ధిని అడ్డుకోవడమే చోటా నాయకుల పని అని విమర్శిస్తూ, జిల్లాను ఉద్ధరించామని చెప్పే సీనియర్ నాయకులు వాస్తవాలు మాట్లాడాలని హితవు పలికారు.

**దిక్కుమాలిన పార్టీ వైకాపా**

భావనపాడు నుంచి మూలపేటకు మార్చిన గత పాలకులు కనీసం ఐదేళ్లలో రహదారి సౌకర్యం కూడా కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారి కోసం ఉప్పు భూముల విషయంలో కనీసం కేంద్ర ప్రభుత్వానికి లేఖ కూడా రాయకపోయిన అసమర్థ నాయకులని విమర్శించారు.జిల్లాను ఉద్ధరించామని చెప్పే సీనియర్ నాయకులు ధర్మాన ప్రసాదరావు, తమ్మినేని సీతారాం వంటి వారు వాస్తవాలు మాట్లాడాలని సూచించారు. అప్పట్లో భావనపాడులో పోర్టు నిర్మాణాన్ని అడ్డుకున్న నాయకులు, ఇప్పుడు మూలపేటలో జరుగుతున్న అభివృద్ధి పనులపై వాస్తవాలు చెప్పాలని అన్నారు. పరిశ్రమలు వస్తే వద్దు, పోర్టు కడదాం అంటే వద్దు అనే విధంగా వ్యవహరించిన నాయకులు జిల్లాకు మేలు చేయలేదని విమర్శించారు. జిల్లా అభివృద్ధే మా అజెండా అని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో ఆర్ అండ్ ఆర్ కాలనీలకు కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని తెలిపారు.

**ప్రత్యేక వీడియో విడుదల చేసిన మంత్రి**

గత ప్రభుత్వం ఐదేళ్ల హయాంలో మూలపేట పోర్టు నిర్మాణ పనులు ఎంత మేరకు జరిగాయో ప్రజలకు వివరించే విధంగా ప్రత్యేక వీడియోను ప్రదర్శించారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆ వీడియోను తిలకించారు. వేలాదిగా హాజరైన నాయకులు, కార్యకర్తలు కూడా వీడియోను వీక్షించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కేవలం 22 శాతం పనులు మాత్రమే పూర్తి చేసినట్లు వీడియోలో వెల్లడించారు. ఈ విషయాలు ప్రజలకు తెలియడంతో ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 18 నెలల్లో సాధించిన అభివృద్ధిని కూడా వీడియో ద్వారా వివరించారు. మరికొద్ది నెలల్లో పోర్టు ప్రారంభం కానుందని తెలియడంతో ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికే మూలపేటకు 13 కంపెనీలు రావడానికి సుముఖంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. పోర్టు ఏర్పాటుతో పరిసర ప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. నక్కపల్లిలో దేశంలోనే అతిపెద్ద కంపెనీ స్థాపించబడిందని తెలిపారు. పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, కూటమి నాయకులు పాల్గొన్నారు,

# విశాఖ జిల్లా కలెక్టర్ గా ముత్తంబకు అభిషిక్త్ కిషోర్

**ఒకటి తరువాయి** **విశాఖపట్నం , మార్చి 29 (మనం న్యూస్) :** విశాఖపట్నం జిల్లా కలెక్టర్ గా ముత్తంబకు అభిషిక్త్ కిషోర్ (ఐఏఎస్ 2015) ను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు ఎక్కడ విధులు నిర్వహించిన ఎంఎన్ హరేందిర ప్రసాద్ ను కాకినాడ జిల్లా కలెక్టర్ గా బదిలీ చేస్తూ ఆ స్థానంలో 2015 బ్యాచ్ కి చెందిన ముత్తంబక అభిషిక్తి కిషోర్ ను విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఉ జిల్లా మేజిస్ట్రేట్‌గా బదిలీ చేశారు..?

# ఘనంగా టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఒకటి తరువాయి

**నక్కపల్లి , మార్చి 29 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం బోదుగల్లం గ్రామంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోం మం త్రి వంగలపూడి అనిత టీడీపీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంత్రి అనిత కార్య కర్తల వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరిం చడంతో పాటు, వారితో ప్రతిజ్ఞ చేయించారు. టీడీపీ సీనియర్ కార్యకర్తలను సత్కరించారు. అనంతరం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, బోదుగల్లం గ్రా మంలో పార్టీ జెండా ఎగురవేయడం ఆనం దంగా ఉందన్నారు. పార్టీ బలం కార్యకర్తలే అని, కార్యకర్తలు బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉ ంటుందన్నారు. 44 సంవత్సరాలు గా టీడీపీ విజయవంతంగా కొనసాగు తుం డటానికి కార్యకర్తలే కారణం అని పేర్కొ న్నారు.అలాగే, ఎన్టీ రామారావును యుగ పురుషుడిగా అభివర్ణిస్తూ, ఆయన రాజకీయాల్లోకి రావడం తెలుగు ప్రజల అదృష్టమన్నారు. మహిళలకు సమాన హక్కులు, రాజకీయ ప్రాధాన్యత కల్పించిన నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. మహిళ విద్య, ఆరోగ్యంపై ఆయన ఇచ్చిన ప్రాధాన్యతను గుర్తు చేశారు. ప్రస్తుతం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టీడీపీ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. గత పాలనలో కూడా టీడీపీ కార్యకర్తలు భయపడకుండా పోరాటం చేశారని అన్నారు. కార్యక్రమం అనంతరం మంత్రి అనిత కార్యకర్తలతో కలిసి భోజనం చేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, కురందాసు నూకరాజు, దేవర సత్యనారాయణ, పిఎసిఎస్ చైర్మన్లు కోప్పిశెట్టి బుజ్జి, వెలగ శీను, పెద్దిరెడ్డి శీను, చిక్కాల శ్రీను, పెద్దిరెడ్డి చిట్టిబాబు, బోదిగల్లం సర్పంచ్ మున్నిషా బేగం, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శృంగవరపు కోటలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**శృంగవరపుకోట , మార్చి 29 ( మనం న్యూస్ ) :** స్థానిక శృంగ వరపుకోటలోని నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ 44వ వార్షికోత్సవం వేడుకలు స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి... ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ 1982 మార్చి 29 తేదీన అన్న నందమూరి తారక రామారావు తెలుగు జాతి ఆత్మగౌరవం ఢిల్లీకి వినిపించేలా ఆనాడు ఐదు గురు సభ్యులతో ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పార్టీకి శంకుస్థాపన చేశారని ఆ ఐదుగురు సభ్యుల్లో ఆమె తాత కోళ్ల అప్పలనాయుడు కూడా ఒకరని చెప్పారు.. అన్న ఎన్టీఆర్ తమ పార్టీ జెండాలో పసుపు రంగు కార్మిక కర్షకు లను కలుపుకొని పేదవాడి వాహనమె న సైకిల్ను పార్టీ గుర్తుగా పెట్టారని.. అంతే కాకుండా కిలో 2రూపాయల బియ్యం వృద్ధుల కు పెన్షన్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇవన్నీ కూడా అన్న ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే అని తెలియ జేశారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని సీఎం చంద్రబాబు కూడా స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని కల్పించార ని తల్లికి వందనం పథకం ప్రవేశపెట్టి విద్యార్థుల చదువుకు భరోసా కల్పించారని తెలియజేశారు.. అంతే కాకుండా తమ కుటుంబం వారి తాత కోళ్ల అప్పలనాయుడు దగ్గర్నుండి గత 44 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ లోనే ఉందని ఆ పార్టీ కోసమే కృషి చేశామని టిడిపి పార్టీకి కార్యకర్తలే మూల స్తంభాలని తెలిపారు..ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తో పాటు దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ నాని గిరి రమణజి వార్డు మెంబర్లు చెల్లయ్య,సాయిరాం మరియు మండల నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# క్రికెట్ బెట్టింగ్లకు పాల్పడే వారిపై ఉక్కు పాదం

ఒకటి తరువాయి

**అనకాపల్లి , మార్చి 29 ( మనం న్యూస్ ) :** ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభమైన నేపథ్యంలో, జిల్లాలో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన కీలక సూచనలు చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా బెట్టింగ్ నిర్వాహకులపై, ఆన్‌లైన్ బుకీలపై ప్రత్యేక పోలీస్ బృందాలతో నిరంతర నిఘా ఏర్పాటు చేశాం.బెట్టింగ్ నిర్వహించినా, ప్రోత్సహించినా లేదా పాల్గొన్నా ఏపీ జూద చట్టం ప్రకారం కఠిన కేసులు నమోదు చేస్తాం.తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చనే ఆశతో బెట్టింగ్ యాప్‌ల ఉచ్చులో పడకండి. శ్రమించకుండా వచ్చే సొమ్ము శాశ్వతం కాదు, అది మీ భవిష్యత్తును అంధకారం చేస్తుంది.తమ పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా ఉంచాలి. స్మార్ట్ ఫోన్‌లలో వారు ఏ యాప్స్ వాడుతున్నారు, ఎవరితో మాట్లాడుతున్నారు అనేది గమనిస్తూ ఉండాలి. "క్రికెట్ ఒక వినోదం మాత్రమే. దానిని జూదంగా మార్చి మీ కుటుంబాలను వీధిన పడేయకండి. ఒక్క తప్పుడు అడుగు మీ బంగారు భవిష్యత్తును, తల్లిదండ్రుల కలలను చిన్నాభిన్నం చేస్తుందనీ ఎస్పీ తుహిన్ సిన్హా, సూచించారు.

**బాల్ టు బాల్ పెద్ద మోసం**

బాల్-టు-బాల్ బెట్టింగ్, ఆకర్షణీయమైన ఆఫర్ల వెనుక పెద్ద మోసం దాగి ఉంటుంది. బెట్టింగ్ వల్ల అప్పుల పాలు కావడమే కాకుండా, సామాజికంగా గౌరవం కోల్పోవాల్సి వస్తుంది. మీ పరిసరాల్లో ఎక్కడైనా బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100/112 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయన్నారు.

# గ్యాస్ సిలిండర్ల పంపిణీ పేరుతో మోసం..కేసు నమోదు

ఒకటి తరువాయి

**గాజువాక , మార్చి 29 ( మనం న్యూస్ ) :** రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న గ్యాస్ సమస్యను ఆసరాగా తీసుకొని గ్యాస్ డెలివరీ బాయ్ గ్యాస్ సరఫరా పేరుతో మోసం చేసి వినియోగదారుల నుండి నుండి వసూలు చేసే పరారైన ఘటనపై గాజువాక పోలీసులు కేసు నమోదు చేశారు.సౌత్ ఏసీపీ శ్రీనివాసరావు అందించిన వివరాలు ప్రకారం విశాఖపట్నం జిల్లాలోని గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మోసం కేసు నమోదైందని . ఈ ఘటన 2026 మార్చి 28న సాయంత్రం మనికంఠ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ డోర్ నం. 26-40-2/1, చినగంట్యాడ, ఓల్డ్ గాజువాక, విశాఖపట్నం సిటీ వద్ద జరిగింది అని తెలియచేసారు.దీనిపై 28 రాత్రి గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ ఎదరపల్లి విజయ రామ మోహన రాజు ( 62 ) ఒక సంవత్సరం నుండి డెలివరీ బాయ్ గా పని చేస్తున్న యెన్నంశెట్టి అప్పారావు తన పదవిని దుర్వినియోగం చేసి మోసానికి పాల్పడ్డాడనీ. కనితి రోడ్, చినగంట్యాడ ప్రాంతాలలోని వినియోగదారుల వద్ద నుండి 33 గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు, ఏజెన్సీకి చెందిన 9 ఆఫీస్ సిలిండర్లు (మొత్తం 42 సిలిండర్లు) సేకరించడంతో పాటు, వినియోగదారుల నుండి రూ. 13,500/- నగదు వసూలు చేశాడనీ. అయితే, సేకరించిన సిలిండర్లు, నగదు ఏజెన్సీకి లేదా వినియోగదారులకు తిరిగి ఇవ్వలేదని ఫిర్యాదు చేశారన్నారు.నేరం చేసిన అనంతరం నిందితుడు సుమారు 10 రోజుల పాటు తన విధులకు గైర్హాజరై పరారీలో ఉన్నాడు. వినియోగదారులు తమ సిలిండర్ల గురించి ఏజెన్సీని సంప్రదించినప్పుడు ఈ మోసం బయటపడిందన్నారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి.నిందితుడు యెన్నంశెట్టి అప్పారావును 24 గంటల్లో గుర్తించి గాజువాక పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. సీఐ ఎ. పార్థసారథి, ఎస్సై కే జగదీష్, హెడ్ కానిస్టేబుల్ కె. అప్పారావు, కానిస్టేబుల్ లు చాకచక్యంగా నిందితున్ని అరెస్ట్ చేశారన్నారు.గ్యాస్ సిలిండర్లను అక్రమంగా అమ్మడం, కొనుగోలు చేయడం లేదా అనధికారికంగా పంపిణీ చేయడం వంటి చర్యలు గమనించిన వెంటనే గాజువాక పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కి తెలియజేయాలని ప్రజలకు సూచించారు.

# ఎన్టీఆర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

**మల్కాపురం, మార్చి 29 ( మనం న్యూస్ ) :** విశాఖ పట్నం పశ్చిమ నియోజకవర్గం పారి శ్రామిక ప్రాంతం లో తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడు కలు పలుచోట్ల ఘనంగా నిర్వహి ంచారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆదేశా ల మేరకు పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, గణబాబు సూచనలతో పారిశ్రామిక ప్రాంతం 58, 59 వ వార్డు హను మాన్ నగర్ లో ప్రధాన కార్యదర్శి మిత్తి రెడ్డి శంకర్ ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ జెండాను ఎగురవేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెలమ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రామ్మోహన్ నాయుడు పాల్గొని ఆయన మాట్లాడుతూ 1982 మార్చి 29న నందమూరి తారక రమారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 44 ఏళ్ల పూర్తి చేసుకుని 45వ సంవత్సరంలోకి అడుగుపెడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవం, పేద ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలకు అనేక సేవలు అందించారని, ఆయన ఆశయ సాధనలోనే నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షిస్తూ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ అదేవిధంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉంటూ తెలుగుదేశం పార్టీని ముందుకు నడిపిస్తున్న ఘనత చంద్రబాబు కే దక్కిందని ఆయన అన్నారు .

# పాతపట్నం కేంద్రంలో ఘనంగా టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం



**పాతపట్నం, మార్చి 29 ( మనం న్యూస్ ) :** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అధ్యక్షతన అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు. పార్టీ స్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే,నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, కార్యకర్తలతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకలు పార్టీ పట్ల ఉన్న అంకితభావాన్ని, ఐక్యతను ప్రతిబింబించాయి.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గం ఐదు మండలాల ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలుగు దేశం పార్టీ స్థాపన లక్ష్యాలను, పార్టీ చేసిన సేవలను గుర్తుచేశారు. సాధారణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పార్టీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయం, మౌలిక వసతుల అభివృద్ధిలో పార్టీ కీలక పాత్ర పోషించిందని, రైతులకు మద్దతు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళల సాధికారత కోసం చేపట్టిన పథకాలు పార్టీ ప్రతిష్టను మరింత పెంచాయని అన్నారు.ఇక రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గ్రామస్థాయిలో పార్టీ బలాన్ని పెంచాలని సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడం తమ ప్రధాన కర్తవ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళలు,మహిళా నాయకులు హాజరై కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో జరిగిన ఈ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పార్టీ ఐక్యతను, శక్తిని మరోసారి చాటిచెప్పాయి. కార్యక్రమం చివరగా అన్నదానం నిర్వహించి, వచ్చిన వారికి భోజన సదుపాయం కల్పించారు. ఈ వేడుకలు ప్రాంతీయంగా విశేష స్పందన పొందాయి.



## ముంపు బాధితుల సమస్యలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిష్కారం : జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**పోలవరం జిల్లా , మార్చి 29 ( మనం న్యూస్ ) :** పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితుల సమస్యలను ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పరిష్కరిస్తామని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. ఆదివారం ఎటపాక మండలం పిచ్చుకలపాడు గ్రామ సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముంపు బాధితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అభ్యర్థనలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే ఏడాదికల్లా ఆర్ ఒ ఆర్ ప్యాకేజీని అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కొత్తగా జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన తనకు ఈ సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ రాంబాబు గ్రామంలోని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా త్రాగునీటి కొరత, సాగు భూములకు పట్టాలు, హెల్త్ క్లినిక్ ఏర్పాటు, గిరిజన రైతులకు బోర్లు, విద్యాసంస్థలు, రోడ్లు, చెరువుల మరమ్మత్తులు, గృహాలు, పింఛన్లు, రేషన్ కార్డులు వంటి అనేక సమస్యలను వివరించారు.ఇందుకు స్పందించిన కలెక్టర్, జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ త్రాగునీరు అందించేందుకు రూ. 37 లక్షలు మంజూరు





చేసినట్లు తెలిపారు. త్వరలో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. గ్రామంలో వైద్య సేవలు మెరుగుపరచాలని, 104 సేవలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.తూతిగచెరువు మరమ్మత్తులపై గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ కలిసి సుమారు మూడు కిలోమీటర్లు నడిచి వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలించారు. 300 ఎకరాలకు సాగునీరు అందించే ఈ చెరువును త్వరితగతిన మరమ్మత్తు చేయాలని సూచించారు.అనంతరం చింతూరు మండలం ఏజీ కోడేరు గ్రామంలో ముంపు బాధితులతో కలెక్టర్ ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ల్యాండ్ టు ల్యాండ్ విధానంలో భూములు కేటాయించాలని, పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరగా, వాటిని ప్రభుత్వం నిబంధనల మేరకు పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గ్రామ ప్రజల జీవన విధానం, ఉపాధి పరిస్థితులు, గ్యాస్ వినియోగం వంటి అంశాలపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. ఉచిత గ్యాస్ పథకాలపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్, ఆరోగ్య, విద్యాశాఖ అధికారులు, సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీలత సైజ్ టింబర్ డిపో ప్రారంభం, టింబర్ డిపోను ప్రారంభించిన తెలుగు తమ్ముళ్లు





**ఎటపాక , మార్చి 29 ( మనం న్యూస్ ) :** రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ సహకారంతో ఎటపాక మండల పరిధిలోని గౌరీదేవిపేట గ్రామంలో అమరవరపు చిన్నరాము ఏర్పాటు చేసిన శ్రీలత సైజ్ టింబర్ డిపోను ఆదివారం నాడు టిడిపి రాష్ట్ర నాయకులు మువ్వ శ్రీనివాస్ , వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు , ఎటపాక మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య , సొసైటీ అధ్యక్షులు మాచినేని రాజేష్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికీ నాణ్యత , సరసమైన ధరలకు కలపను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. టింబర్ డిపో ద్వారా వ్యాపారం మరింతగా అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. అనంతరం శ్రీలత సైజ్ టింబర్ డిపో యజమాని అమరవరపు చిన్నరాము మాట్లాడుతూ తమ టింబర్ డిపోలో ప్రజలందరికీ సరసమైన ధరలో కర్ర సైజులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. గృహ అవసరాల నిమిత్తం కర్ర సైజులు ఎవరికైనా కావాలనుకుంటే 9908872797 , 9052657159 నంబర్లలో తమను సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరీదేవిపేట సర్పంచ్ ఉలవల శివకనకరాజు , గొమ్ముకొత్తగూడెం ఎంపీటీసీ పాయం దేవి , ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు , ఐ టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్ , తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వల్లభనేని చందు , విస్సాపురం మాజీ ఎంపీటీసీ నిడదవోలు సూర్యనారాయణ చౌదరి , మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు , ఉప సర్పంచ్ మడకం నరసింహారావు , తెలుగు యువత మండల నాయకులు నలజాల మధు , మల్లెల లక్ష్మణరావు , తదితరులు పాల్గొన్నారు.

# అహూతులను అలరించిన పౌరాణిక ఘట్టాలు



భీమునిపట్నం, మార్చి 29 ( మనం న్యూస్ ) : భీమిలి కళాసాహితి నిర్వహణ లో ఆదివారం వాసవి కళ్యాణ మండపం లో 3 గంటల పాటు ప్రదర్శించిన పౌరానిక నాటకాల ఘట్టాలు అహూతులను అలరించాయి. రామాంజునేయ యుద్ధం, సత్య హరిచంద్ర గాయోపాఖ్యానం లలో ముఖ్య ఘట్టాలను మూడు గంటల పాటు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి కళాసాహితీ అధ్యక్షులు పి.రాజేంద్ర ప్రసాద్ వర్మ అధ్యక్షత వహిస్తూ ఉత్తరాంధ్ర లో నిరుపేద కళా కారులను ఆదుకోవడానికి అంతరించిపోతున్న ప్రాచిన నటులను ప్రోత్సహించ డానికి కార్యక్రమం నిర్వహించామని అన్నారు. జీవిఎంసీ డిప్యూటీ కమీషనర్ పల్లి నల్లనయ్య ముఖ్య అతిధి గా విచ్చేసి మాట్లాడుతూ పౌరానిక కళాకారులను ఆదిరించవలసిన అవసరం ఉందన్నారు. ప్రవచన వాచాస్పతి రామకృష్ణా నంద విశ్రాంత బ్యాంకు రీజినల్ మేనేజర్ చేన్నయ్య శెట్టి, భీమిలి ప్రభుత్వా సువత్రి సూపరిండెంట్ ఏం. ఫణికు౦మార్ తదితరులు మాట్లాడారు. కళాభిమానులు డి.గణేష్, కే.అరవింద్ లను సన్మానించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ బి.మహాలక్ష్మి నాయుడు ని, చిన్నరెడ్డి ని అతిధులు మేమేంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో కళా సాహితి ఆర్గనైజరులు కె. ఎస్ నాయుడు, ఏం. లక్ష్మణ్ రావు, పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, ఏచ్చెర్ల హరి, వెంకటేశ్వర దాసు తదితరులు మాట్లాడారు. అనంతరం పౌరానిక కళాకారులను కళా సాహితి సభ్యులు సన్మానం చేశారు. కార్యదర్శి ఎల్. ఆది నారాయణ వందన సమర్పణ చేశారు.

# సూర్యనారాయణ స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన కింజరపు



శ్రీకాకుళం , మార్చి 29 ( మనం న్యూస్ ) : అరసవల్లి సూర్యనారాయణ స్వామి వార్షిక కళ్యాణోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు.అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవాలయం లో శ్రీ ఉషా, పద్మినీ, ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి వార్షిక కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు.స్వామివారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు లాంచనంగా సమర్పించారు.ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన, భక్తి భావం అలవర్చుకుంటే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. తొలిసారిగా ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం శుభపరిణామమనీ,కూటమి ప్రభుత్వం హయాంలో ఆలయాల్లో ఆధ్యాత్మికతకు పెద్దపీట వేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రశిక్షణ ద్వారా పార్టీ సంస్థాగత నిర్మాణం సాధ్యం

గాజువాక , మార్చి 29 ( మనం న్యూస్ ) : గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన మండల కమిటీ ప్రశిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి సిద్ధాంతాలను , సంస్థాగత విధానాలను, పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి లో తీసుకోవలసిన చర్యలను ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. మండల కమిటీ సభ్యులు చేయవలసిన ముఖ్యమైన కార్యక్రమాలను వివరించారు . కార్యక్రమంలో మండల అధ్యక్షులు కిలాని ముసలయ్య,అనిత, సియ్యాద్రి అప్పలరాజు,వరలక్ష్మి,జిలకర్ర రమణ, భువనేశ్వరి, కొళ్ల. మనోహర్,పేర్ల అప్పారావు,పేర్ల సత్యారావు ,రంజిత్,కోసూరు తాతారావు,రవీంద్ర, పాల్గొన్నారు.

# మిన్నంటిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సబ్బవరం , మార్చి 29 ( మనం న్యూస్ ) : తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం పెందుర్తి నియోజకవర్గం సబ్బవరం మండలం ఇరు జి ఎస్ కన్వెన్షన్ హాలులో వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు. ఏపీ ఆయిల్ ఫెడ్ చైర్మన్, పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జీ గండి బాబ్జి ఆధ్వర్యంలో మరియు పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు కోరాడ రాజబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి, సబ్బవరం ఎన్ టి ఆర్ విగ్రహనాకు పూల మాలలు వేసి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ,తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన యుగపురుషుడు, స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 44 వసంతాలు పూర్తి చేసుకుని నిరంతర ప్రజా సేవలో అప్రతిహతంగా కొనసాగుతోందని కొనియాడారు. ఢిల్లీ వేదికగా తెలుగువారి ఆత్మగౌరవం దెబ్బతిన్న తరుణంలో, ఆ గౌరవాన్ని పునరుద్ధరించడమే లక్ష్యంగా పుట్టిన ఈ పార్టీ, నేడు రాష్ట్ర రాజకీయ యవనికపై చెరగని ముద్ర వేసిందని అన్నారు. పార్టీ సాధించిన మైలురాళ్లను గుర్తు చేస్తూ బాబ్జి పలు కీలక అంశాలను ప్రస్తావించారు: దేశంలోనే తొలిసారిగా ?2 కే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి పేదల ఆకలి తీర్చిన ఘనత ఎన్టీఆర్ గారిదే. ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించి, వారిని సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం చేసిన చరిత్ర మన పార్టీది. 1984లో జాతీయ స్థాయిలో ప్రధాన ప్రతిపక్షంగా నిలిచిన ఏకైక ప్రాంతీయ పార్టీగా టీడీపీ చరిత్ర సృష్టించింది. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి పథంలో పరుగులు పెడు తోందని గండి బాబ్జి పేర్కొన్నారు. విశాఖ పట్నాన్ని అంతర్జాతీయ స్థాయి ఐటీ మరియు పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటోంది. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ (ఎ ఎం/ఎన్ ఎస్) వంటి దిగ్గజ సంస్థల రాకతో వేలమంది యువతకు ఉపాధి లభిస్తోంది

# మండలంలో ఘనంగా టీడీపి ఆవిర్భావ వేడుకలు

-తెలుగు తమ్ముళ్ళ సంబరాలు,వేడుకల్లో పాల్గొన్న టిడిపి ముఖ్య నేతలు



అచ్యుతాపురం,మార్చి 29 ( మనం న్యూస్ ) : మండలంలో రామన్నపాలెం,నునపర్తి, ఎంజెపురం,పూడిమడక, మోసయ్యపేట,ఖాజీపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామన్నపాలెంలో టిడిపి అధ్యక్షులు ధర్మిరెడ్డి అప్పారావు, నునపర్తిలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, ఖాజీపాలెంలో మండల పార్టీ అధ్యక్షులు పీలా తులసి రామ్ పూడిమడకలో మెరుగు బాపు నాయుడు కృతకావిష్కరణ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మోసయ్య పేటలో టిడిపి సీనియర్ నాయకులు పుల్రె శ్రీనివాస్ యాదవ్ ను గ్రామస్తులు కార్యకర్తలు అభిమానులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మిరెడ్డి డ్రీమ్స్ నాయుడు, చోడపల్లి ఎంపిటిసి ధర్మిరెడ్డి సన్యాసినాయుడు బాబు, ధర్మి రెడ్డి నాయుడు బాబు, టక్కరి సన్యాశినాయుడు, సన్యాసిరావు, లాలం సత్తిబాబు, శ్రీను, సత్యనారాయణ, నాగేశ్వరరావు, అప్పలనాయుడు ,గంగరాజు, శ్రీరామ్ మూర్తి , రెడ్డి నంద కార్యకర్తలు పాల్గొన్నారు.


# పాడి రైతులకు పండగ కానుకగా నిత్యవసరాలు పంపిణీ

-రైతులకు సరుకులు అందించిన హెరిటేజ్ మేనేజర్ శేషు శేషు



అచ్యుతాపురం, మార్చి 29 ( మనం న్యూస్ ): ఈనెల 31 మంగళవారం చోడపల్లి చోడమాంబిక అమ్మవారి పండుగ సందర్భంగా హెరిటేజ్ డైరీ లో పాలు పోసే రామన్నపాలెం రైతులకు మేనేజర్ శేషు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూంద్రపు శేషు మాట్లాడుతూ పాడి రైతులు సంతోషంగా పండుగ నిర్వహించేందుకు హెరిటేజ్ ఆధ్వర్యంలో 63 మంది రైతులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసామన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మ రెడ్డి కిషోర్,దరిమిరెడ్డి రాము,రెడ్డి చిన్న రాము.అప్పలనాయుడు,లక్ష్మి,రాము నాయుడు తదితరులు పాల్గోన్నారు.

# క్వారీ లారీ బీభత్సం, వ్యక్తి మృతి



అనకాపల్లి, మార్చి 29 ( మనం న్యూస్ ) : అనకాపల్లి మండలం రేబాక జంక్షన్ లో ఆగి ఉన్న బొలెరో వెహికల్ ను క్వారీ లారీ ఢీ కొట్టిన ఘటనలో బొలెరో వెహికల్ డ్రైవర్ మృతి.క్వారీ లారీ బొలెరో వాహనాన్ని బలంగా ఢీకొనడంతో బొలెరో ముందు ద్విచక్ర వాహనంపై ఉన్న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాల పాలయ్యారు.గాయాలతో ఉన్న వారిని గ్రామస్తుల సహాయంతో జిల్లా ఆస్పత్రికి తరలించారు.మృతి చెందిన వ్యక్తి బంధువులు హైవే సర్వీస్ రోడ్డు లో టెంట్ వేసుకుని ధర్నా కు దిగారు. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఘనంగా టిడిపి 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ముంచంగిపుట్టు , మార్చి 29 ( మనం న్యూస్ ) :** మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద మండల టీడీపీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నందమూరి తారకరామారావుని స్మరించుకునిజెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దశదిశలా చాటుతూ సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పోరాడుతూనే వుంటుందని. సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం దేశం పార్టీని, మహానేత నందమూరి తారకరామారావు స్థాపించారని. పేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు కిలో రెండు రూపాయల కె బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతులకు ఉచిత విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు ఎన్టీఆర్ ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేసారని. కారణజన్ముడు, యుగపురుషుడు, పేదల పెన్నిధి సినీ వినీలాకాశంలో ధృవతారగా వెలిగి, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడైన 'అన్న' ఎన్టీఆర్ తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన ఆయన మనందరికీప్రాతఃస్మరణీయుడు. ఆయన వేసిన బాట అనుసరణీయంఅని , తెలిపారు. ఈ కార్యక్రమం లో ముంచంగిపుట్టు మండలం టీడీపీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్య, ప్రధాన కార్యదర్శి కొంతేరి జాగత్రాయ్, అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి కామేష్,మాజీ అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు,మాజీ మండల అధ్యక్షులు కిల్లో బలరాం, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ రాణాసింగి నిలకంఠం పాత్రో, తెలుగు రైతు అధ్యక్షులు వనుగు రామూర్తి,సర్పంచ్ వి లక్ష్మణ్,మహిళా అధ్యక్షురాలు రత్నమ్మ, సినియర్ నాయకులు కిరసాని లైకోన్, మండి ప్రభాకర్ రఘునాథ్, క్లస్టర్ ఇంచార్జ్ లు మజ్జి చిన్ని, బి రామారావు,పంచాయతీ కార్యదర్శి బి గోపాల్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు మాచ్చేరాజు,మండల సోషల్ మీడియా కన్వీనర్ చెట్టి నవీన్ కుమార్, పాల్గొన్నారు.


# హత్య కేసును ఛేదించిన పోలీసులు

## మూడు రోజుల్లో ముగ్గురు మైనర్లు అదుపులో తీసుకొన్న అరకు పోలీసులు



**అరకులోయ , మార్చి 29 ( మనం న్యూస్ ) :** అరకులోయలో సంచలనం రేపిన హత్య కేసులో ముగ్గురు మైనర్ నిందితులను మూడు రోజుల్లోనే అదుపులో తీసుకున్న అరకులోయ పోలీసులు. వివరాలు ఇలా ఉన్నాయి. మార్చి 24వ తేదీ రాత్రి అరకు మండలం చిన్నలబుడు పంచాయితీ హట్టగూడ గ్రామ సమీపం రూపా రిసార్ట్స్ లో జరిగిన దారుణ హత్య కేసులో ముగ్గురు మైనర్ నిందితులను మూడు రోజుల్లోనే ఛేదించి అదుపులో తీసుకున్నామని అరకు పోలీసులు తెలిపారు. విజయనగరం జిల్లా తెర్లాం మండలం జన్నివలస గ్రామానికి చెందిన నాగెళ్ల సురేష్ (25) హత్యకు గురైనాడు. గతంలో పద్మాపురం గ్రామానికి చెందిన ఒక మహిళ స్వీపర్‌గా పని చేస్తూ ఉండగా వారిద్దరికీ పరిచయం ఏర్పడిందనీ, సురేష్ ఉద్యోగం వదిలి హైదరాబాద్ లలితా జ్యూవెలరీలో పని చేస్తూ ఉండేవాడు,. పాత పరిచయస్తురాలైన మహిళతో కలిసి అరకు టౌన్ సమీపం హట్టగూడ ప్రాంతం రూపా రిసార్ట్స్‌లో అదే రాత్రి గది అద్దె తీసుకుని ఉన్నాడు. రూమ్ బాయ్స్‌గా పని చేస్తున్న ముగ్గురు మైనర్ యువకులు మహిళను చూసి ఆమెతో శారీరక వాంఛలు తీర్చుకోవాలని నిర్ణయించుకున్నారనీ పోలీసులు తెలిపారు..దీంతో సురేష్, ఆ మహిళ రూమ్ బాయ్స్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ముగ్గురు మైనర్లు కిచెన్‌లో మూడు కత్తులు తీసుకుని మహిళను కోరిక తీర్చమని అడుగుదామనీ, మహిళతో తమ కోరికలు తీర్చాలని అడిగారు. సురేష్ మహిళతో రూమ్ ఖాళీ చేసి వెళ్తుండగా, రిసార్ట్ మెయిన్ గేట్ వద్ద ముగ్గురు మైనర్లు అడ్డుకుని సురేష్‌ను కత్తులతో పొడిచి హత్య చేశారు. మహిళను బలవంతంగా తీసుకెళ్తుండగా, కొందరు వ్యక్తులు ఆమెకు అడ్డుగా ఆమెను వదిలి ముగ్గురు పారిపోయారనీ వారు తెలిపారు....ఈ సంఘటన తెలుసుకున్న అరకు పోలీసులు వెంటనే సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మూడు రోజుల్లోనే ముగ్గురు మైనర్ నిందితులను అరెస్టు చేశారు. ఈ ముగ్గురు మైనర్లను రూమ్ బాయ్స్‌గా నియమించిన రూపా రిసార్ట్స్ యాజమాన్యంపై కేసు నమోదు చేశారు..లాడ్జీలు, రిసార్ట్స్, గెస్ట్ హౌస్‌లలో 18 సంవత్సరాలు లోపు మైనర్లను పనులకు పెట్టుకుంటే యాజమాన్యం (ఓనర్లు)పై క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని పోలీసులు స్పష్టం చేశారు..ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోందనీ. న్యాయం వేగంగా అందించడానికి పోలీసు యంత్రాంగం కట్టుబడి ఉందనీ ఒక పత్రిక ప్రకటనలో స్పష్టం చేశారు.

# మిర్చి కూలీల బొలెరో బోల్తా ఒకరి మృతి, 11 మందికి తీవ్ర గాయాలు



**పోలవరం జిల్లా, మార్చి 29 ( మనం న్యూస్ ) :** పోలవరం జిల్లా చింతూరు మండలంలో ఆదివారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మిర్చి కూలీలను తీసుకెళ్తున్న బొలెరో వాహనం అదుపుతప్పి లోయలో పడిపో వడంతో ఒక మహిళ మృతి చెందగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఎటపాక మండలం మురుమూరు నుంచి దంతేవాడ జిల్లా కాటేగల్ ప్రాంతానికి చెందిన సుమారు 12 మంది మిర్చి కూలీలను తీసుకెళ్తున్న బొలెరో వాహనం ఏడుగురాళ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మద్ది గూడెం– బొడ్డుగూడెం జాతీయ రహదారిపై ప్రయాణిస్తోంది. ఈ క్రమంలో పులి వాగు బ్రిడ్జి వద్ద అతివేగం, డ్రైవర్ నిర్లక్ష్యమత్తు కారణంగా వాహనం బ్రిడ్జిని ఢీకొని లోయలో పడిపోయింది . ఈ ప్రమాదంలో ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉండగా, మిగిలిన 11 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని ముందుగా ఏడుగురాళ్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించి, అనంతరం మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. సంఘటన జరిగిన వెంటనే స్థానికులు సహాయక చర్యలు చేపట్టగా, అనంతరం సీఆర్పీఎఫ్ సిబ్బంది, చింతూరు సీఐ, ఎస్ఐ, పోలీస్ బృందాలు ఘటన స్థలానికి చేరుకుని రక్షణ చర్యలను ముమ్మరం చేశారు.

రహదారి విస్తరణ పనులు తర్వాతే అధిక ప్రమాదాలుచ ఈ ప్రమాదానికి ప్రధాన కారణం నాసిరకమైన రోడ్డు పనులేనని స్థానికులు ఆరోపిస్తున్నారు. జాతీయ రహదారి పనులు ఇంకా పూర్తికాకపోవడం, ముఖ్యంగా సైడ్ రైలింగ్ లేకపోవడం, కొంతమేర రైలింగ్ ఏర్పాటు చేసిన అవి నాసిరకంగా చేయడం వల్ల ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతున్నా యని వారు అంటున్నారు. నెల రోజుల క్రితం ఇదే రహదారిపై జరిగిన ప్రమాదంలో కూడా నాసిరకపు రైలింగ్ విరిగి వాహనంలోకి దూసుకెళ్లి ప్రాణనష్టం జరిగిన విషయం గుర్తు చేస్తున్నారు.

నిర్దేశిత సమయం లో పూర్తి కావాల్సిన ఈ ప్రాజెక్టు ఇంకా ఆలస్యమవుతుండటంపై రహదారి మెయింటినెన్స్ సమయంలో కూడా పనులు జరుగుతుండటం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల స్పందన ఎలా ఉండబోతుంది రోడ్డు నిర్మాణంలో లోపాలు, పర్యవేక్షణలో నిర్లక్ష్యం ఉన్నాయా? నేషనల్ హైవే కాంట్రాక్టర్, ప్రభుత్వ ఇంజనీర్లు ఈ ఘటనపై ఎలా స్పందిస్తారు భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు నివారించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది వేచి చూడాల్సి ఉంది.

# పాయకరావుపేట మండలంలో డిపిఓ సందీప్ పర్యటన



**పాయకరావుపేట, మార్చి 29 ( మనం న్యూస్ ) :** మండలంలోని అరట్లకోట, పాయకరావుపేట, పాల్తేరు, పాల్మేన్ పేట, మంగవరం, సత్యవరం గ్రామ పంచాయతీలను ఆదివారం అనకాపల్లి జిల్లా పంచాయతీ అధికారి ఇడా సందీప్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడి ఇంటి పన్నుల వసూళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లోనూ శత శాతం ఇంటి పన్నులు వసూళ్ళు పూర్తి చేయాలని కార్యదర్శులకు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ వై వి సత్యనారాయణ, అరట్లకోట సెక్రటరీ ధూళి రమేష్ పాల్గొన్నారు.

## తెలుగు ఆత్మగౌరవానికి ప్రతిబింబం తెలుగుదేశం:ఆవిర్భావ సమావేశంలో గంటా



**భీమునిపట్నం, మార్చి 29 ( మనం న్యూస్ ) :** తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ ఎన్టీఆర్ సంక్షేమ పథకాలకు ఆద్యుడని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. తెలుగుదేశం ఆవిర్భావం సందర్భంగా ఆదివారం భీమిలి పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎగుర వేసిన అనంతరం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ. 2 కిలో బియ్యం, పక్కా ఇళ్లు, పెన్షన్ వంటి పథకాలను 44 ఏళ్ల కిందటే పేద ప్రజలకు అందించిన ఎన్టీఆర్ ను కారణజన్ముడిగా అభివర్ణించారు. సీఎంగా పని చేసిన టి.అంజయ్యను రాజీవ్ గాంధీ అవమానించిన తీరుకు ఎన్టీఆర్ ఆవేదన చెందారన్నారు. రాముడు, కృష్ణుడు, వేంకటేశ్వర స్వామి తదితర పాత్రలతో ప్రేక్షకులకు దగ్గరైన ఎన్టీఆర్ ను తెలుగు ప్రజలు దేవుడిగానే చూస్తారని తెలిపారు. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు.. అనే నినాదంతో పార్టీ పెట్టిన 9 నెలల్లో వందేళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించారన్నారు.

పేద ప్రజలకు కూడు.. గూడు.. గుడ్డ.. అందించడమే తెలుగుదేశం సిద్ధాంతమని తెలియజేసి.. ప్రజల్లోకి వెళ్లి వారి ప్రేమాభిమానాలను చూరగొన్నారని వివరించారు. సీనియర్ నాయకులను సన్మానించుకోవాలని.. సైకిళ్లపై ర్యాలీ చేయాలని.. పార్టీ ఆవిర్భావ వేడుకలను వినూత్నంగా నిర్వహించిన గంటా రవితేజను అభినందించారు. ఆవిర్భావం నుంచి పార్టీ జెండా మోస్తున్న సీనియర్ కార్యకర్తలను శాలువా కప్పి సన్మానించారు. మెమెంటో బహుకరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గంటా రవితేజ, చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, గాడు వెంకటప్పడు, తాత్రాజు అప్పారావు, కోరాడ రమణ, సరగడ అప్పారావు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, బి.ఆర్.బి. నాయుడు, మొల్లి లక్ష్మణరావు, పీవీ నరసింహం, పిల్లా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ 44వ ఆవిర్బవ దినోత్సవం

- పంచాయితీ కేంద్రాలలో టీడీపీ జెండా రెపరెపా



**అనంతగిరి , మార్చి 29 ( మనం న్యూస్ ) :** తెలుగుదేశం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు టీడీపీపార్టీ 44వ ఆవిర్బవ దినోత్సవం పురస్కరించుకొని టీడీపీ గ్రామకమిటి ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తమ తమ గ్రామ పంచాయితీ కేంద్రంలలోఆదివారం జెండా పండగ నిర్వహించారు.ఇందులో భాగంగా టోకూరు పంచాయితీలోగ్రామకమిటి ఆధ్వర్యంలో జరిగిన జెండాకార్యక్రమంలో మాజీ జెడ్పిటీసి కొట్యాడా అప్పారావు మాజీ కార్యదర్శి టి ఆనందరావు ఉపాధ్యక్షులు ముఖ్యఅతిధులుగా పాల్గొని పార్టీ కార్యకర్తతో కలిసి జెండాను ఆవిష్కరణ చేశారు అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలతో సత్కరించి ఎన్టీఆర్ అమరహే చంద్రబాబు లోకేష్ జిందాబాద్ నినాద్దాలతో కార్యకర్తలు మారు మ్రోగించారు అనంతరం మాజీ జెడ్పిటీసీ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు సమాన్వయంతో పార్టీ క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయం సాధించాలని కోరారు కార్యక్రమం లో చంద్రరావు గ్రామకమిటీలు కొర్రా సోమన్న గుజ్జెల గురుమూర్తి కలరాజు చిన్నయ్య ఎన్ దయానిది టి చిన్నారావు అప్పన్న కొండిబ పాంచాయితీ సీనియర్ నాయకులు దయానిది గ్రామకమిటీలు చిరంజీవి అప్పన్న రొంపెలి కార్యకర్తలుతదితర టీడీపీ కార్యకర్తలు పాల్గొని విజవంతం చేశారు

## ట్రాఫిక్ రూల్స్ కఠినతరం

**- వాహన రికార్డ్స్ లేనిదే ఉపేక్షించం పాడేరు పోలీస్ శాఖ**

**-డ్రింక్ అండ్ డ్రైవ్ కేసుల నమోదు తో మార్పు ఎస్ఐ కె పాపి నాయుడు**



**పాడేరు, మార్చి 29 ( మనం న్యూస్ ) :** (మనం న్యూస్) రాష్ట్రప్రభుత్వంవాహనదారులకు జనవరి నుంచి కొత్త నియమ నిబంధనలు మార్పు చేస్తూ ఇటీవల జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం పక్కాగా అమలు చేస్తామని పాడేరు ఎస్ ఐ పాపి నాయుడు స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ..వాహన దారులు తమ తమ వాహనాల రికార్డులు సి బుక్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్స్ తప్పనిసరి గా తమ వెంటఉంచు కోవాలని ,అటువంటి వాహనాలు మాత్రమే రోడ్డు మీదనడపాలని,అందులో ఏ ఒక్కటి లేకపోయినా కొత్త నియమ నిబంధనల ప్రకారం ఫైన్ వేస్తామని,ఇందులోఎవరికి మినహాయింపు ఉండదని అన్నారు. మూడుసార్లు దాటితే అటువంటి వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. మైనర్ బాలురులకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై పోలీస్ శాఖ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎమ్మెల్యే , ఎంపీ, రాజకీయ నాయకులతో చెప్పించిన సహించబోమని అన్నారు. పాడేరు పట్టణంలో పెరుగుతున్న జనరద్దీకారణంగా నిత్యం ట్రాఫిక్, సమస్య తలెత్తుతుందని పోలీస్'శాఖనియంత్రించాలని విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ అధిక రద్దీ ఉన్నచోట ఇప్పటికే పోలీస్ పాయింట్ పెట్టి ట్రాఫిక్ సమస్య లేకుండా చూస్తున్నామని అక్కడక్కడా కొంత సమస్య ఉన్నప్పటికీ పక్కాగా నియంత్రణ అమలు చేస్తామని హామీ ఇచ్చారు. నియమ నిబంధనలు అమలు చేస్తామని స్పష్టం చేశారు పోలీస్ శాఖ ను ప్రజలు సహకరించి ప్రమాదాలు జరగకుండా చూడాలని, అలాగే ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని కోరారు. డ్రింక్ అండ్ డ్రైవ్ తో కేసులు నమోదు మార్పు వస్తుందని అన్నారు అలాగే త్రిబుల్ రైడింగ్ చేస్తేఉపేక్షించబోమన్నారు. తప్పులు చేయడమే కాకుండా కొంతమంది రాజకీయ నేతలు ద్వారా ఫోన్ చూపించడం సరి కాదని అన్నారు. ప్రతి రోజు పాడేరు పట్టణంలో డ్రింక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నామని అన్నారు.

## పార్టీలో రగడ పట్ల గంటా సీరియస్ విచారణకు త్రిసభ్య కమిటీ



**భీమునిపట్నం, మార్చి 29 ( మనం న్యూస్ ) :** భీమిలి మండలం లక్ష్మీపురం గ్రామంలో తెలుగుదేశం నాయకుల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడం పట్ల ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో మాట మాట పెరిగి పార్టీలోని కనకల సూరిబాబు, బోని రమణ, కె. వెంకట ఆదినారాయణ, బోని సురేష్ లు.. కనకల వెంకటరమణ, మొకర శంకర్రావు, బోని దుర్గారావు, మొకర శ్రీనులు రెండు వర్గాలుగా విడిపోయి పరస్పరం దాడులు చేసుకున్నారు. దీనిపై రెండు వర్గాల నేతలకు షోకాజ్ నోటీసులివ్వాలని గంటా ఆదేశించారు. ఆనందపురం మండల పార్టీ అధ్యక్షుడు తాత్రాజు అప్పారావు, పద్మనాభం మండల పార్టీ అధ్యక్షుడు కోరాడ రమణ, పార్టీ సీనియర్ నాయకుడు మొల్లి లక్ష్మణరావులతో కూడిన త్రిసభ్య కమిటీ విచారించి నివేదిక అందించాలన్నారు. క్రమశిక్షణ ఉల్లంఘించిన వారిని ఉపేక్షించేది లేదని.. పార్టీ నియమావళిని అనుసరించి చర్యలుంటాయని ఆయన హెచ్చరించారు.

## శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి జాతరకు ఏర్పాట్లు పూర్తి



**కంచరపాలెం , మార్చి 29 ( మనం న్యూస్ ) :** పెదవాల్తేరులోని శ్రీ కరక చెట్టు పూలమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి.రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆలయ ఆవరణ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 30న శ్రీ అమ్మవారి తొలేళ్ళ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని 31న అనుపు ఉత్సవం ఏప్రిల్ 7న మారు వారం పండుగ, 11 మహా అన్నదాన కార్యక్రమం జరుగు తుందని అన్నారు. సోమవారం రాత్రి పెదవాల్తేర్ గ్రామంలో మద్ది వారి పెద్దింట వద్ద మరియు శ్రీ అమ్మవారి చదును పట్టు వద్ద తోలేళ్ళ ఉత్సవం జరుగుతుందని మంగళవారం అనుపు ఉత్సవం జాలర్ల సేవతో సాయంత్రం 6 గంటల నుండి మద్ది వారి పెద్దింటి నుండి చదునుపట్టు మీదుగా 14 గ్రామల పెద్దల సమక్షంలో అమ్మవారు దేవాలయమునకు వేంచేస్తారని పేర్కొన్నారు. సోమవారం తొలి పూజ రాత్రి పది గంటల నుండి మొదలవుతుందని 2000 రూపాయలు చెల్లించిన భక్తులు ఇద్దరికి మాత్రమే అనుమతి ఇస్తామని పూజలో పాల్గొన్న భక్తులు విధిగా టికెట్లు తీసుకోవాలని పేర్కొన్నారు. శ్రీ అమ్మవారు ఉత్సవాలకు సందర్భంగా ప్రత్యేక ఏర్పాటు చేశామని సుమారు 70000 మందికిపైగా భక్తులు ఉత్సవంలో పాల్గొంటారని వెల్లడించారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అనకాపల్లి జిల్లా గొలుగొండ , మార్చి 29 ( మనం న్యూస్ ) :** గొలుగొండ మండలం గొలుగొండ గ్రామంలో తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనకాపల్లి జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పారేపల్లి నాగేశ్వరావు, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్ గ్రామపంచాయతీ పార్టీ అధ్యక్షులు పోతిన లోవరాజు మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు గండేపల్లి రాము ఎక్స్ సర్పంచ్ కొమరవోలు చిట్టి బాబు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భూపతి రావు రాజు నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మజ్జి రాజేశ్వరి వార్డ్ మెంబర్ తమ్మిన అప్పారావు గడ్డియ్య చిట్ల శివ, బొర్రా రాజబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

# పొడి ఆహార ధాన్యాల పంపిణీకి ప్రభుత్వ ఆదేశాలు

**ఆనందపురం, మార్చి 29 ( మనం న్యూస్ ) :** వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో విద్యార్థుల పోషకాహార భద్రతను దృష్టిలో ఉంచుకొని పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కీలక నిర్ణయం తీసుకోబడింది. ఉత్తరతూర్పు మాన్సూన్ కాలంలో ఏర్పడిన ప్రతికూల పరిస్థితుల కారణంగా ప్రభుత్వం మొత్తం 51 మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించింది. వీటిలో 37 మండలాలు తీవ్రమైన ప్రభావిత ప్రాంతాలుగా, మరో 14 మండలాలు మోస్తరు ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించ బడ్డాయి. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని పాఠశాల విద్యాశాఖ పరిధిలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం కింద చదువుతున్న విద్యార్థులకు వేసవి విరామకాలంలో పొడి ఆహార ధాన్యాలను పంపిణీ చేయాలని అధికారికంగా నిర్ణయించింది .ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం 2024 -25 విద్యా సంవత్సరంలో మొదటి తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు చదివిన విద్యార్థులు, తదుపరి 2025--26 విద్యా సంవత్సరంలో రెండవ తరగతి నుండి పదవ తరగతి వరకు కొనసాగుతున్న విద్యార్థు లకు ఈ సౌకర్యం వర్తిస్తుంది. పాఠశాలల వారీగా విద్యార్థులకు ఆహార ధాన్యాల పంపిణీ చేపట్టాలని సూచించారు. ఇందులో ప్రాథమిక పాఠశాలల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఒక్కొక్కరికి నాలుగు కిలోల బియ్యం, ఉన్నత పాఠశా లల విద్యార్థులకు ఆరు కిలోల బియ్యం అందించనున్నారు. అదనంగా ప్రతి విద్యార్థికి ముప్పై ఐదు గుడ్లు మరియు ఇరవై ఒకటి పల్లీల మిఠాయిలు కూడా అందజేయాలని నిర్ణయించారు. ఈ సరఫరా కోసం అవసరమైన బియ్యం, గుడ్లు మరియు పల్లీల మిఠాయిల అవసరాన్ని ఇప్పటికే మార్చి నెల మొదటి విడతలో లెక్కించి విడుదల చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. సంబంధిత సరఫరా దారులు తమకు కేటాయించిన వివరాలను అధికారిక విధానాల ప్రకారం స్వీకరించి నిర్ణీత ప్రమాణాలతో సరుకులను పాఠశాలలకు చేరవేయాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ విద్యార్థులకు అందే ఆహార పదార్థాలు సురక్షితంగా మరియు సమయానికి చేరేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే జిల్లా విద్యాశాఖాధికారులు, మండల విద్యాధికారులు మరియు ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో విద్యార్థులకు ఆహార ధాన్యాల పంపిణీ సక్రమంగా జరిగేలా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.



విద్యార్థుల వివరాలను ఆధార్ ఆధారంగా లేదా ధృవీకరణ సంకేత పద్ధతితో నిర్ధారించి సరైన లబ్ధిదారులకు మాత్రమే పంపిణీ జరగాలని స్పష్టం చేశారు. పంపిణీకి సంబంధించిన అన్ని వివరాలను అధికారిక సమాచార వ్యవస్థలో నమోదు చేసి సరైన పత్రాలను నిర్వహించాలని పేర్కొన్నారు. మొత్తం పంపిణీ ప్రక్రియను 2026 ఏప్రిల్ నెల మొదటి వారంలో పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లాల పరిధిలో ఉన్న కరువు ప్రభావిత మండలాల్లో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఎటువంటి నిర్లక్ష్యం లేదా అక్రమాలు వెలుగులోకి వచ్చిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. విద్యార్థుల పోషకాహార భద్రతను కాపాడటం ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా భావిస్తూ ఈ చర్యలు చేపట్టినట్లు విద్యాశాఖ వర్గాలు వెల్లడించాయి.

## చింతపల్లిలో కఠిన వాహన తనిఖీలు,ప్రమాదాల నివారణే లక్ష్యం: సీఐ వినోద్ బాబు



**చింతపల్లి , మార్చి 29 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో పోలీసుల కఠిన చర్యలు కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఉన్న టి-జంక్షన్ వద్ద చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. వినోద్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం విస్తృత స్థాయిలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఇటీవల కాలంలో జాతీయ రహదారి పై వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ప్రమాదాలను నివారించాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఐ తెలిపారు. తనిఖీల సమయంలో హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులు, సీటు బెల్ట్ ధరించని కార్ డ్రైవర్లు, వాహన పత్రాలు సక్రమంగా లేని వారిపై పోలీసులు కఠినంగా వ్యవహరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన పలువురికి జరిమానాలు విధించినట్లు సమాచారం. ఈ సందర్భంగా సీఐ వినోద్ బాబు మాట్లాడుతూ, "ప్రాణ భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత. చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుంది. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలి" అని సూచించారు. అలాగే యువత ముఖ్యంగా రాత్రి వేళల్లో అతివేగంగా వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మద్యం సేవించి వాహనం నడపడం వంటి చర్యలను పూర్తిగా నివారించాలని హెచ్చరించారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు వెల్లడించారు. ప్రమాదాల నివారణలో ప్రజలు, వాహన చోదకులు చైతన్యంతో భాగస్వాములు కావాలని కోరారు.

## ఇండోర్ స్టేడియం పునరుద్ధరణ పనులు ప్రారంభం



**భీమునిపట్నం, మార్చి 29 ( మనం న్యూస్ ) :** స్థానిక శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు సహకారంతో, భీమిలి ఇండోర్ స్టేడియం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియం పునరుద్ధరణ పనులను టీడీపీ యువ నాయకులు, అసోసియేషన్ గౌరవాధ్యక్షులు గంటా రవితేజ పూజా కార్యక్రమంతో ప్రారంభించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన ఈ స్టేడియంలో సరైన వసతులు లేకపోవడంతో క్రీడాకారులు నిరుత్సాహానికి గురవడంతో గంటా రవితేజ చొరవతో, స్థానిక కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి సహకారంతో జీవిఎంసి మరియు స్పోర్ట్స్అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ల అనుమతులతో స్టేడియం పునరుద్ధరణ పనులను ఆదివారం ప్రారంభించారు. పునరుద్ధరణలో భాగంగా ఇండోర్ షటిల్ బాడ్మింటన్ కోర్టుకు సింథటిక్ మ్యాట్, సెంట్రల్ లైటింగ్ మరియు ఇతరత్రా మరమ్మత్తుల కోసం క్రీడాభిమానులు, దాతలు మరియు శిక్షణ పొందుతున్న పిల్లల తల్లి దండ్రుల సహకారంతో ముందుకు వెళుతున్నామని భీమిలి ఇండోర్ స్టేడియం అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ముఖ్యంగా శశి విద్యా సంస్థల మేకా నరేంద్ర సహకారంతోనే ఈ పునరుద్ధరణ పనులు ప్రారంభించగలిగామని అసోసియేషన్ ప్రతినిధులు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, పుర ప్రముఖులు మైలపల్లి షణ్ముఖరావు, భీమిలి ఇండోర్ స్టేడియం అసోసియేషన్ అధ్యక్షుడు కారి ఈశ్వరరావు, కోచ్ ఫాల్గుణ, సభ్యులు కాళ్ళ సన్నీ, ముసునూరి సూర్య శ్రీనివాస్, వర్మ, అనిల్, ప్రతాప్, కనకరాజు, శివశంకర్, రాజేష్, హేమరాజు, కిరణ్, శ్రీనివాసరావు, యోగేష్, శిక్షణ పొందుతున్న విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గువ్వల వారి కల్లాల్లో భూ మాఫియా ఆటలు..!

**- భూమి కబ్జా ఆపై అక్రమ నిర్మాణాలు - గుట్టుచప్పుడు కాకుండా అమ్మకాలు**



**ఆనందపురం, మార్చి 29 ( మనం న్యూస్ ) :** ఆనంద పురం మండలం గంభీరం పరిధిలోని గువ్వల వారి కల్లాల్లో భారీ భూ దోపిడి వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వానికి చెందిన ఏపీఐఐసీ భూమిపై కొందరు భూ మాఫియా వ్యక్తులు కన్నేసి, కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.సర్వే నంబర్ 145లో, చందన లే అవుట్ గోడకు ఆనుకుని ఉన్న ఏపీఐఐసీ భూమిలో సుమారు 1.50 సెంట్లను ఆక్రమించి అక్కడ నిర్మాణాలు చేపట్టి, ఆ తరువాత వాటిని గుట్టుచప్పుడు కాకుండా అమ్మకానికి పెట్టినట్లు సమాచారం బయటపడింది స్థానికుల సమాచారం మేరకు ముందుగా ఈ ప్రభుత్వ భూమిని కొంతమంది వ్యక్తులు అనధికారంగా ఆక్రమించారు. ఆ తరువాత అక్కడ అక్రమంగా నిర్మాణాలు చేపట్టి వాటిని ప్రైవేట్ ఆస్తులుగా చూపిస్తూ అమ్మకాలు జరిపే ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ భూ దందాలో కొంతమంది రాజకీయ నేతలు, స్థానికంగా ప్రభావం ఉన్న వ్యక్తులు, కొంతమంది విలేకరులు కూడా పాత్ర పోషిస్తున్నారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వారి మద్దతుతోనే ఈ ఆక్రమణలు ఇప్పటివరకు కొనసాగుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వ భూమిపై బహిరంగంగా ఆక్రమణలు జరుగుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ఉన్న అధికార యంత్రాంగం ఇప్పటికైనా ఈ భూ దోపిడీపై దృష్టి సారించి, ఆక్రమణలను తొలగిస్తుందా? లేక భూ మాఫియా దందా కొనసాగుతుందా? అన్నది ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రుల చెంతకు చేర్చిన ట్రాఫిక్ పోలీసులు



**అనకాపల్లి, మార్చి 29 ( మనం న్యూస్ ):** అనకాపల్లి పట్టణంలో తప్పిపోయిన పదేళ్ల బాలుడిని ట్రాఫిక్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా సమయస్ఫూర్తితో వ్యవహరించిన ట్రాఫిక్ ఎస్సై శేషగిరిరావును ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకట నారాయణ ప్రత్యేకంగా అభినందించారు. పరవాడ మండలం, మరిసవాణిపాలెం గ్రామానికి చెందిన కొండలరావు కుమారుడు భూగిది జోషిత్ (10), 4వ తరగతి చదువుతున్నాడు. కుటుంబ సభ్యులతో కలిసి అనకాపల్లి నూకాలమ్మ తల్లి దర్శనం కోసం వచ్చిన జోషిత్, జనాల రద్దీలో పొరపాటున తల్లిదండ్రుల నుండి విడిపోయాడు. కంగారులో వెతుక్కుంటూ అనకాపల్లి నేషనల్ హైవే (ఎన్ హెచ్ 16) జంక్షన్ వద్దకు చేరుకుని, దిక్కుతోచని స్థితిలో ఉండటాన్ని అక్కడ విధుల్లో ఉన్న ట్రాఫిక్ ఎస్సై శేషగిరిరావు గమనించారు.?భయపడుతున్న బాలుడిని ఎస్సై దగ్గరకు తీసుకుని, బుజ్జగించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలుడు చెప్పిన సమాచారం ఆధారంగా తండ్రి ఫోన్ నంబర్‌ను సేకరించి వెంటనే సమాచారం అందించారు. అప్పటికే బాలుడు కనిపించక ఆందోళనతో వెతుకుతున్న తల్లిదండ్రులు, ఎస్సై ఫోన్ చేయడంతో ఊపిరి పీల్చుకుని హైవే జంక్షన్ వద్దకు చేరుకున్నారు. బాలుడిని క్షేమంగా వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.?"పోలీసులు తక్షణమే స్పందించి మా బిడ్డను మాకు అప్పగించడం చాలా సంతోషంగా ఉంది. పోలీసుల మానవత్వానికి మా ధన్యవాదాలన్నారు. బాలుడి తల్లిదండ్రులు సకాలంలో స్పందించి ఒక కుటుంబాన్ని కలిపిన ఎస్సై శేషగిరిరావును సిబ్బందిని ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ వెంకట నారాయణ అభినందిస్తూ, ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ ప్రాధాన్యతని పేర్కొన్నారు.

# చోడవరం లో ఘనంగా తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చోడవరం, మార్చి 28 ( మనం న్యూస్ ) :** మండలంలోని దాముసాపల్లి గ్రామంలో పి. ఏ. సి. ఎస్. అధ్యక్షుడు పాతాళం సంఘమేశ్వరరావు ఆధ్వర్యంలో టీడీపీ 44వ వ్యవస్థాపక ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. దివంగత నేత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాతాళం శ్రీను, కుర్రు రాజబాబు, తలారి సంతోష్, బలిరెడ్డి సత్యారావు, పాతాళం గణేష్, కరణం అప్పారావు తదితరులు పాల్గొన్నారు. చోడవరంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 44 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెద్ద వెలమ వీధి లోని శ్రీ సీతారామ కళ్యాణ మండపం లో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసి, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన టిడిపి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిందన్నారు . ఈ కార్యక్రమంలో గోవాడ సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లు నాయుడు, గూనూరు పెదబాబు సకురు కోటేశ్వరరావు, నౌడు సుధాకర్ నాయుడు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జెండా దిమ్మను ప్రారంభించిన గ్రామ సర్పంచ్

**ఎస్. రాయవరం , మార్చి 28 ( మనం న్యూస్ ) :** మండల కేంద్రంమైన ఎస్.రాయవరం గ్రామం లో తెలుగుదేశంపార్టీ అవిర్భావదినోత్సవం సందర్భంగా నూతనంగా నిర్మించిన తెలుగు దేశం పార్టీ జెండా దిమ్మను గ్రామ సర్పంచ్ భూపతి అప్పారావు ప్రారంభించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వెంకన్నపేట వీధిలో సర్పంచ్ అప్పారావు తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసారు . ఈ కార్యక్రమం లో వైస్ ఎం.పి.పి బొలిశెట్టి గోవింద రావు, సోమిరెడ్డి రాజు, మాజీ ఉప ఎం.పి.పి కొణతాల శ్రీనివాసరావు, బత్తుల వాసు, బత్తుల సూరన్న తదితర నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ కి నివాళులర్పించారు. జరిగింది. తిమ్మాపురం గ్రామంలో స్థానిక మార్కెట్ నూతనంగా ఏర్పాటు చేసిన టిడిపి పతాకాన్ని స్థానిక నాయుకులు అవిష్కరించారు.

# తారు రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్



**ముంచంగి పుట్టు , మార్చి 29 ( మనం న్యూస్ ):** అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం లక్ష్మీపురం పంచాయితీ,మెట్టగూడ గ్రామంలో పీఎం జన్ మన్ కొత్త తారు రోడ్డు పనులను సర్పంచ్ కొర్రా త్రినాథ్, ఎంపీటీసీ వి సాధురాం, ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కొర్రా త్రినాథ్ మాట్లాడుతూ తుమిడిపుట్టు పీఎం జన్ మన్ రోడ్డు నుండి మెట్టగూడ వరకు 1.35 కిలో మీటర్లకు (1.87 లక్షలు)ఒక కోటి ఎనభై ఏడు వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరై తారు (బిటి)వేయడం జరుగుతుంది,దీనితో మెట్టగూడ గ్రామంలో రోడ్డు సమస్య తీరిందని అందుకు సహకరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు,ప్రజా ప్రతినిధులకు,అధికారులకు ధన్యవాదములు తెలుపుతున్నాం,ఈ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని అనేక సార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతి పత్రం అందజేయడం జరిగింది,అనేక సార్లు పోరాటం చేయడం జరిగిందని తెలిపారు,ఆ ఫలితంగా ఎన్నాళ్ళకు రోడ్డు సమస్య పరిష్కారం కావడంతో చాలా సంతోషంగా ఉందని తెలిపారు,ఇందులో ఉప సర్పంచ్ ఎ.సత్యం,వార్డు సభ్యులు ఎ.అనంతరం, పిసా సభ్యులు వి నీలకంఠం, గ్రామస్థులు బి.గోపాల్,జి.బుద్దు,రాజన్న,సీతారాం,సిబో పాల్గొన్నారు,

# బ్యాంకింగ్ వ్యవస్థలో సమగ్ర మార్పులు..!! ఖాతాదారులకు కొత్త మార్గదర్శకాలు




**విశాఖపట్నం, మార్చి 29 ( మనం న్యూస్ ) :** మనం ఉత్తరాంధ్ర రీజనల్ బ్యూరో దేశవ్యాప్తంగా ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో పారదర్శకతను పెంపొందించడం, వినియోగదారుల లావాదేవీల భద్రతను బలోపేతం చేయడం మరియు బ్యాంకింగ్ వ్యవస్థను క్రమబద్ధీకరించడం లక్ష్యంగా పలు కీలక మార్పులు అమలులోకి రానున్నాయి. ముఖ్యంగా ఆర్థిక సంవత్సర మార్పు సందర్భంగా ఏప్రిల్ నెల తొలి తేదీ నుండి బ్యాంకింగ్ వ్యవస్థలో అనేక విధాన పరమైన సవరణలు అమలులోకి రావనున్నట్లు ఆర్థిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ మార్పులు ప్రధానంగా ఖాతాదారుల ఖాతాల నిర్వహణ, నగదు ఉపసంహరణ పరిమితులు, కనిష్ఠ నిల్వల నిర్వహణ, సేవా రుసుముల విధానం వంటి అంశాలను ప్రభావితం చేయనున్నాయి.బ్యాంకుల్లో ఖాతాలు నిర్వహిస్తున్న వినియోగదారులు తమ ఖాతాలలో నిర్దేశిత కనిష్ఠ నిల్వలను తప్పనిసరిగా కొనసాగించాల్సిన అవసరం ఉందని సంబంధిత వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. కనిష్ఠ నిల్వల పరిమితిని పాటించని పక్షంలో అదనపు రుసుములు విధించే అవకాశముందని సూచిస్తున్నారు. ముఖ్యంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు అనుగుణంగా కనిష్ఠ నిల్వల పరిమితులు భిన్నంగా ఉండవచ్చని పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఖాతాదారులు తమ ఖాతాల పరిస్థితిని నిరంతరం పరిశీలిస్తూ ఆర్థిక క్రమశిక్షణ పాటించడం అవసరమని నిపుణులు చెబుతున్నారు.అదేవిధంగా నగదు ఉపసంహరణల విషయంలో కూడా పలు మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఖాతాదారులు ఒక నిర్దిష్ట కాలవ్యవధిలో నిర్వహించగల నగదు ఉపసంహరణల సంఖ్యకు పరిమితులు విధించే అవకాశముందని బ్యాంకింగ్ వర్గాలు సూచిస్తున్నాయి. నిర్ణీత పరిమితిని మించి నగదు ఉపసంహరణలు జరిపిన సందర్భంలో అదనపు సేవా రుసుములు విధించే విధానాన్ని అమలు చేసే అవకాశముందని సమాచారం. ఈ చర్యల ద్వారా బ్యాంకింగ్ వ్యవస్థలో నగదు వినిమయాన్ని నియంత్రించి డిజిటల్ లావాదేవీల వినియోగాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ మార్పులు తీసుకువస్తున్నట్లు ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మరోవైపు వినియోగదారుల ఆర్థిక భద్రతను దృష్టిలో ఉంచుకొని గుర్తింపు ధృవీకరణ విధానాలను కూడా మరింత కట్టుదిట్టం చేయాలని బ్యాంకింగ్ సంస్థలు నిర్ణయించాయి. అనధికారిక లావాదేవీలు, మోసపూరిత చర్యలను నిరోధించేందుకు ఖాతాదారుల వ్యక్తిగత వివరాల ధృవీకరణను మరింత క్రమబద్ధంగా అమలు చేయాలని సూచిస్తున్నారు. ఇందువల్ల వినియోగదారుల ఆర్థిక లావాదేవీలు సురక్షితంగా ఉండటమే కాకుండా బ్యాంకింగ్ వ్యవస్థపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని నిపుణులు అభిప్రాయం.ఆర్థిక రంగంలో చోటుచేసుకుంటున్న ఈ మార్పుల నేపథ్యంలో ఖాతాదారులు కొత్త నియమావళిపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని నిపుణుల అభిప్రాయం. ముఖ్యంగా ఖాతాల నిర్వహణ, నగదు ఉపసంహరణలు, సేవా రుసుములు వంటి అంశాల్లో బ్యాంకులు అమలు చేయనున్న మార్పులను ముందుగానే తెలుసుకొని తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా వినియోగదారులు అనవసర ఆర్థిక భారం నుండి దూరంగా ఉండవచ్చని వారు పేర్కొంటున్నారు. బ్యాంకింగ్ రంగంలో అమలవుతున్న ఈ విధాన పరమైన మార్పులు దేశ ఆర్థిక వ్యవస్థను మరింత క్రమబద్ధంగా, పారదర్శకంగా తీర్చిదిద్దే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగుగా భావిస్తున్నారు.

# మాడుగులలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు

**మాడుగుల, మార్చి 29 ( మనం న్యూస్ ) :** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాడుగుల నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో శాసనసభ్యులు బండారుసత్యనారాయణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.జమ్మదేవిపేట గ్రామంలో పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు.ఎమ్మెల్యే పిలుపు మేరకు, ఆ గ్రామానికి చెందిన కార్యకర్తలు మరియు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం, అక్కడ ఎన్టీఆర్ విగ్రహం లేకపోవడంతో, ఎమ్మెల్యే సూచనల మేరకు కార్యకర్తలందరూ కలిసి భారీ ర్యాలీగా బయలుదేరారు .జమ్మదేవిపేట నుండి బయలుదేరిన భారీ జనసమూహం సత్యవరం, మాడుగుల, చీడికాడ గ్రామాలకు చేరుకుంది. అక్కడ ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామాలన్నీ పసుపు జెండాలతో, కార్యకర్తల నినాదాలతో మారుమోగాయి. కార్యక్రమంలో జనసమీకరణ ఉత్సాహాన్ని చూసి ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. జమ్మదేవిపేట ప్రెసిడెంట్ రాజకుమార్ తెలుగుదేశం పార్టీ ఆర్గనైజర్ (పొంగలిపాక) ఉ ఒడూరు దేవుడు క్లస్టర్ ఇంచార్జ్ వడ్డీ రాజ్ కుమార్ సత్యవరం



గ్రామానికి చెందిన జెరుపుతుల సూర్యనారాయణ ,ఆధ్వర్యంలో ఇంత పెద్ద ఎత్తున కార్యకర్తలు, ప్రజలు తరలిరావడాన్ని చూసి వారిని పేరుపేరునా అభినందించారు. పార్టీ బలోపేతానికి వీరు చేస్తున్న కృషిని కొనియాడారు. మీ ఉత్సాహమే రేపటి విజయానికి నాంది" అని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు కిటకిట..!



**విశాఖపట్నం, మార్చి 29 ( మనం న్యూస్ ) :** మనం ఉత్తరాంధ్ర రీజనల్ బ్యూరో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కీలకమైన ఆదాయ వనరుగా నిలుస్తున్న విశాఖపట్నం జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగం వేగంగా విస్తరిస్తోంది. ఆర్థిక సంవత్సరం ముగింపు సమయం దగ్గరపడడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు వద్ద భారీగా జనసందోహం కనిపిస్తుంది. విశాఖ జిల్లాలో ఆనందపురం, మధురవాడ, గోపాలపట్నం, పెందుర్తి, పెదగంట్యాడ, గాజువాక, విశాఖ రీజనల్ కార్యాలయం, ద్వారకా నగర్ లలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ఉన్నాయి.భూముల కొనుగోలు,అమ్మకాల రిజిస్ట్రేషన్ల కోసం ప్రజలు తెల్లవారుజామునే కార్యాలయానికి చేరుకొని టోకెన్ల కోసం క్యూలలో నిలబడటం గమనార్హం.మార్చి నెలాఖరు సమయం కావడంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియలను పూర్తిచేసుకోవాలని భావించిన భూమి యజమానులు, కొనుగోలుదారులు పెద్ద సంఖ్యలో కార్యాలయాలకు తరలి వస్తున్నారు. టోకెన్ల కోసం ఉదయం నుంచే క్యూ కట్టిన ప్రజలు రిజిస్ట్రేషన్ ప్రక్రియలను త్వరగా పూర్తి చేసుకోవడానికి ఆత్రుత పడుతున్నారు. ఇది ఇలా ఉండగా భీమిలి ప్రాంతంలో పెరుగుతున్న రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు ఈ రద్దీకి ప్రధాన కారణంగా అధికారులు పేర్కొంటున్నారు.విశాఖపట్నం జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగం గత కొన్ని సంవత్సరాలుగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ముఖ్యంగా భీమిలి, ఆనందపురం, భోగాపురం పరిసర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు విస్తరించడం, రహదారి అభివృద్ధి, పారిశ్రామిక విస్తరణ జరగడం వల్ల భూములపై పెట్టుబడులు పెట్టేందుకు పెట్టుబడిదారులు ముందుకు వస్తున్నారు. దీంతో రిజిస్ట్రేషన్ల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది.రాష్ట్ర ఖజానాకు అత్యధిక ఆదాయం అందిస్తున్న జిల్లాల్లో విశాఖ పట్నం ముందంజలో ఉందని అధికారులు పేర్కొంటున్నారు. భూముల రిజిస్ట్రేషన్లు, రియల్ ఎస్టేట్ లావాదేవీలు, పారిశ్రామిక పెట్టుబడులు తదితరాల ద్వారా రాష్ట్రానికి విశాఖపట్నం ప్రధాన ఆదాయ కేంద్రంగా మారింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు విశాఖపట్నం జిల్లా ఒక బలమైన వెన్నెముకగా నిలుస్తోందని ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.భీమిలి ప్రాంతంలో జరుగుతున్న వేగవంతమైన అభివృద్ధి, కొత్త ప్రాజెక్టుల ప్రారంభం, రహదారి విస్తరణలు మరియు పారిశ్రామిక అవకాశాలు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని మరింత పెంచుతున్నాయి. ఫలితంగా రియల్ ఎస్టేట్ రంగంలో లావాదేవీలు పెరిగి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రద్దీ కొనసాగుతోంది.ఈ పరిణామాలు విశాఖపట్నం నగర అభివృద్ధికి మాత్రమే కాకుండా రాష్ట్ర ఆర్థిక వృద్ధికి కూడా దోహదపడుతున్నాయని అంటున్నారు.రాబోయే కాలంలో భీమిలి పరిసర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మరింత విస్తరించడంతో రియల్ ఎస్టేట్ రంగం ఇంకా వేగంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

# మీసాల రామునాయుడుకు బీజేపీ నాయకులు పరామర్శ



**ఆనందపురం, మార్చి 29 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలానికి చెందిన భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యుడు, సహకార సంఘం డైరెక్టర్ మీసాల రామునాయుడు అనారోగ్యంతో ఉండటంతో ఆయనను బీజేపీ నాయకులు ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ మానసిక ధైర్యాన్ని కల్పించారు.పరామర్శించిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు పిల్ల విజయ్, మెడికల్ సెల్ కన్వీనర్ కె. వెంకటనారాయణ (కృష్ణారావు గోపి), జిల్లా కార్యవర్గ సభ్యురాలు సిరాపు రామలక్ష్మి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఉప్పాడ అప్పారావు, పి.ఏ.సి. ఎస్ డైరెక్టర్ జి. వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బిజెపిని బలోపేతం చేయాలి : ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్



**లావేరు , మార్చి 29 ( మనం న్యూస్ ) :** ఆంధ్ర రాష్ట్రంలో బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు ఈ సందర్భంగా ఆయన విశాఖపట్నం ఎన్ఏడి లో జరిగిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కూటమి పార్టీలైన తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీలు పొత్తుతో గెలవడం మన రాష్ట్రానికి ఎంత అదృష్టమని చెప్పారు కేంద్రంలో ఏ నిధులు కావాలన్నా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు మాట్లాడి ఎక్కువ శాతం నిధులు మునిపెన్నడూ లేని విధంగా తేవడం జరుగుతుందని తెలిపారు అదేవిధంగా రాబోయే రోజుల్లో బిజెపి పార్టీని రాష్ట్రంలో విస్తృతపరిచి ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దాడి రమేష్ కు సాలువాతో సత్కరించారు దీంతోపాటు జిల్లా బిజెపి నాయకులు పాల్గొన్నారు

# ముగ్రాటలు వేసి వేప చెట్లను కాపాడండి

- వేప చెట్లు, ప్రకృతి పరిరక్షణకు కృషి చేయాలి
- గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం



**చోడవరం , మార్చి 28 ( మనం న్యూస్ ) :** ముగ్రాటలు వేసి వేప చెట్ల ను కాపాడుకోవాలని, ప్రకృతి పరిరక్షణకు సహకరించాలని గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ దారుల సంఘం ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం మీడియా కు ఓ ప్రకట న విడుదల చేశారు. గడిచిన ఆరేళ్లుగా వేసవి కాలంలో వేప చెట్లు ఎండి పోవడం జరుగుతుం దన్నారు. ఇది ఒక రకమైన వైరస్ వల్ల వస్తుంది అని తెలిపారు.

ఎండు తెగులు నివారణకు ప్రతి ఒక్కరూ బిందెల్లో పసుపు నీళ్ళు కలిపి ముగ్రాట తయారు చేసి చెట్టు మొదట్లో వెయ్యాలి అని తెలియజేశారు. వేప చెట్లు, ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

# వెల్లంకిలో న్యూట్రిషన్ వెల్నెస్ సెంటర్ ప్రారంభం

**ఆనందపురం, మార్చి 29 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలం వెల్లంకి గ్రామంలో సుగుణ శాలియు న్యూట్రిషన్ వెల్నెస్ సెంటర్ ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు మరియు వైద్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ అప్పా రావు హాజరై వెల్నెస్ సెంటర్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లా డుతూ ఆరోగ్యం ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత ముఖ్యమని, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య అవగాహన పెంచేందుకు ఇటు వంటి న్యూట్రిషన్ మరియు వెల్నెస్ సెంటర్లు ఎంతో అవసర మని తెలిపారు. గ్రామ ప్రజలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమం లో వెల్లంకి గ్రామ సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణ రావు బీజేపీ మండల పార్టీ అధ్యక్షురాలు పిల్లా విజయ, రాంబాబు పాల్గొని సెంటర్ నిర్వాహకులను అభినందించారు.



గ్రామ ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ మరియు పోషకాహారంపై మార్గదర్శనం అందించేందుకు ఈ కేంద్రం మంచి వేదికగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు

గౌరవ అతిథులుగా హాజరైన డాక్టర్ కనకారావు, డాక్టర్ వినోద్, డాక్టర్ పద్మ మాట్లాడుతూ సరైన పోషకాహారం, జీవనశైలి మార్పులు ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని చెప్పారు. ప్రజలు ఆరోగ్యంపై అవగాహన పెంచుకుని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి సుగుణ శాలియు వెల్నెస్ సెంటర్ తరఫున ప్రొఫెషనల్ కోచ్ సుగుణ శాలియా,భాను హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలకు ఆరోగ్యం, పోషకాహారం మరియు జీవనశైలి మార్గదర్శనం చేయడం తమ లక్ష్యమని పేర్కొన్నారు.

# గబ్బంగిలో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం

## జెండా పండుగా టీడీపీ పతాకాన్ని ఎగురవేసిన నాయకులు




**పాడేరు, మార్చి 29 ( మనం న్యూస్ ) :**తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ,విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్, యూనిట్,గ్రామకమిటి అధ్యక్షుడు తామర మూర్తిబాబుల ఆధ్వర్యంలో ఆదివారం గబ్బంగిలో ఘనంగా టీడీపీ జెండా పండుగ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆనాడు నటసార్వభౌముడు,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు పేద వాడికి కూడు, గుడ్డ, నీడ అన్న మంచి శంకల్పంతో పేద వాడి కలలు నెరవేర్చాలని సదుద్దేశంతో సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే మంచి సంకల్పంతో పార్టీని స్థాపించారని, దాన్ని నేడు అభివృద్ధి, సంక్షేమం దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు.అలాగే మూడోతరం కోసం భవిష్యత్ నాయకులు నారా లోకేష్ బాబు సిద్ధంగా ఉన్నారన్నారు. అలాగే మిఠాయిలు,బిల్లలు,బిస్కెట్లు,హల్వా పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కొంతెలి వెంకట ప్రసాద్,బూత్ ఇంచార్జ్ బోయిని రాధాకృష్ణ, చిట్టిబాబు, వరలక్ష్మి, టి.అప్పారావు, చిన్నయ్య,సూరిబాబు,బాలన్న, రాము, రూపాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 31 న కించుమండ వారపు సంత వేలం పాట : పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్

**దుంబ్రిగుడ, మార్చి 29 ( మనం న్యూస్ ) :** మండలంలోని కించుమండ పంచాయతీ కేంద్రంలో బుధవారం నాడు జరిగే వారపు సంతకు ఈ నెల 31న వేలం పాట నిర్వహించడం జరుగుతుందని ఆ పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటన పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనే ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు డిపాజిట్ రుసుము 5 వేల రూపాయలు దరఖాస్తుతో పాటు గ్రామపంచాయతీ వారికి చెల్లించాలని తెలిపారు. అలాగే దరఖాస్తు దారుడు గ్రామ పంచాయతీ వారికి ఎటువంటి బకాయిలు ఉండరాదని, సర్కారు వారి పాట రెండు లక్షల రూపాయల నుంచి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.వేలంపాట దక్కించుకున్న అభ్యర్థులు 1/3 వంతు అదే రోజు గ్రామపంచాయతీ సాధారణ నిధులకు జమ చేయవలసి ఉంటుంది.వేలం పాట దక్కించుకున్న వారు 1/3 సకాలంలో చెల్లించని యెడల రెండవ అభ్యర్థికి వేలం పాట గుత్తులు ఇవ్వడం జరుగుతోందని దరఖాస్తు దారుడు రెండు పాస్ ఫోటోలు, ఆధార్ కార్డు,ఇంటి పన్ను రసీదు దరఖాస్తుల్లో జత పరచాలని తెలిపారు. అలాగే పాట దక్కించుకున్న వారు కాకుండా మిగిలిన వారి డిపాజిట్ రుసుము గ్రామ పంచాయతీ మొదటి సమావేశంలో తీర్మానం చేసి తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు.

# విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు : విజయనగరం జిల్లా ఎస్పీ ఎఆర్.దామోదర్



**విజయనగరం, మార్చి 28 ( మనం న్యూస్ ) :** విజయనగరం పట్టణంలోని మలబార్ గోల్డ్ & డైమండ్స్ యాజమాన్యం కార్పొరేట్ సామాజిక బాధ్యతగా పేద విద్యార్థులను ఉన్నత చదువులు చదివే విధముగా ప్రోత్సహించేందుకు స్కాలర్ షిప్స్ ప్రదానం చేసే కార్యక్రమంను ఫోర్ట్ సిటీ సెంటర్ మాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ముఖ్య అతిథిగా హాజరై, 29మంది పేద విద్యార్థులకు రూ.2.32 లక్షల స్కాలర్ షిప్స్ ను ప్రదానం చేసారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ – మలబార్ గోల్డ్ & డైమండ్స్ యాజమాన్యం ప్రతీ ఏడాది తమ సంస్థకు వచ్చిన లాభాల్లో కొంత మొత్తాన్ని కార్పొరేట్ సామాజిక బాధ్యత గా పేద విద్యార్థుల ఉన్నతికి ఖర్చు చేయడం అభినందనీయమన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 29మంది మెరిట్ విద్యార్థులను ఎంపిక చేసి, వారికి రూ.2.32 లక్షలను స్కాలర్ షిప్స్ గా అందజేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుకొనే వయస్సులో సోషల్ మీడియాకు అలవాటు పడవద్దని, ఏకాగ్రతతో ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. మీ అభ్యున్నతికి నిరంతరం తపించే తల్లిదండ్రులు, మార్గనిర్దేశం చేసే ఉపాధ్యాయుల మాటలను వినాలని, వారి సూచనలను పాటిస్తూ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. భవిష్యత్తులో మిమ్ములను ఉన్నతంగా నిలిపేది విద్య ఒకటేనని, కావున, చదువును ఎప్పుడూ నిర్లక్ష్యం చేయవద్దని విద్యార్థినులకు జిల్లా ఎస్పీ సూచించారు. ఉన్నత చదువులను చదివితే అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంలో తప్పనిసరిగా మంచి అవకాశాలు, ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఇంటర్నెట్ ను విద్యను అభ్యసించడానికి, తెలియని విషయాలు తెలుసుకోవడానికి వినియోగించుకోవాలన్నారు. అలా కాకుండా, సోషల్ మీడియా మోజులోపడి చదువును నిర్లక్ష్యం చేస్తే లక్ష్యంకు దూరం అవుతామన్న వాస్తవాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు చదువు చెప్పడంతోపాటు మానవత విలువలు, వారి భవిష్యత్తుకు ఉపయోగపడే విషయాలు, ప్రణాళికలు గురించి ఉద్బోధించాలన్నారు. విద్యార్థులు లక్ష్యం చేరుకొనే విధంగా వారిని ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని, సోషల్ మీడియాకు, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని విద్యార్థులకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పిలుపునిచ్చారు.మలబార్ గోల్డ్ & డైమండ్స్ స్టోర్ హెడ్ జుబ్రాత్ రెహమాన్ మాట్లాడుతూ – మలబార్ గోల్డ్ యాజమాన్యం తమ సంస్థకు వచ్చిన లాభాల్లో రూ.200 కోట్లను ప్రపంచ వ్యాప్తంగా సి ఎస్ ఆర్ కార్యక్రమాల నిర్వహణకు ఖర్చు చేస్తున్నదన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో 2800 విద్యార్థులకు రూ.2.52 కోట్లను స్కాలర్ షిప్స్ గా అందజేస్తున్నారన్నారు.మలబార్ గోల్డ్ యాజమాన్యం ప్రపంచ వ్యాప్తంగా చేపడుతున్న సి ఎస్ ఆర్ కార్యక్రమాల వివరాలతో కూడిన ఏవి ని ఈ సందర్భంగా ప్రదర్శించారు.మలబార్ గోల్డ్ & డైమండ్స్ యాజమాన్యం చేపట్టిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పి ఎ.ఆర్.దామోదర్ స్టోర్ హెడ్ సిబ్బంది ప్రత్యేకంగా అభినందించి, కృతజ్ఞతలు తెలిపి, శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో విజయనగరం స్టోర్ హెడ్ జుబ్రాత్ రెహమాన్, స్టోర్ మేనేజర్ శివరామ రాజు, వన్ టౌన్ సిఐ ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ఎస్ఐ సంభాన రవి, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, మెరిట్ స్కాలర్ షిప్స్ పొందిన విద్యార్థినులు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా కలెక్టర్ గా టి.నిశాంతి నియామకం



**పాడేరు , మార్చి 28 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర ప్రభుత్వం శనివారం రాత్రి కొంతమంది ఐ ఏ ఎస్ లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినా సంగతి పాఠకులకు తెలిసిందే.. అందులో భాగంగానే అల్లూరి సీతారామరాజు జిల్లా లో పనిచేస్తున్న ఏ ఎస్ దినేష్ కుమార్ ను బదిలీ చేస్తూ ఆ స్థానంలో యువ ఐ ఏ ఎస్ అధికారిణి టి నిశాంతి నీ నియామిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు.. కాగా పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిణి కూడా యువ ఐ ఏ ఎస్ అధికారిణి తిరుమణి శ్రీ పూజ కావడం తో జిల్లాలో మహిళ అధికారిణిలు అవ్వడం గమనార్హం. పరిపాలన విధానం పెను మార్పులు కాబోతుందని పలువురు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

## పి.ఎం పాలెం పోలీసు స్టేషన్ ఆకస్మికంగా సందర్శించిన సిపి






**పీఎం పాలెం , మార్చి 28 ( మనం న్యూస్ ) :** విశాఖ జిల్లాలోని పీఎం పాలెం పోలీస్ స్టేషన్లో విశాఖ నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఆకస్మితంగా సందర్శించారు. నగరంలో లా & ఆర్డర్ అదుపు లో ఉంచుతూ నగరం మొత్తం ప్రశాంతముగా ఉండేలా క్రైమ్, లా & ఆర్డర్ పోలీస్ స్టేషన్లు, పలు ఏ.సి.పి సబ్ డివిజన్ల నందు సిపి ఆకస్మిక సందర్శన చేపడుతున్న విషయం విధితమే. ఆదివారం సాయంత్రం పి.ఎం పాలెం పోలీసు స్టేషన్ ను సందర్శించిన సిపి అధికారులు, సిబ్బంది విధులను సమీక్షించి, స్టేషన్ పరిధిలో గల సమస్యలు, కేసుల రికార్డులు అన్నీ సక్రమముగా ఉన్నదీ లేనిదీ పరిశీలించి, మరుగుదొడ్ల శుభ్రతను పరిశీలించారు, స్టేషన్ పరిసరాలను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలను జారీ చేశారు.

## పరుగుల రాణి పి.టి ఉష ను కలిసిన మన అరుకు పార్లమెంట్ సభ్యురాలు : డాక్టర్ తనూజ రాణి వినయ్





**పాడేరు, మార్చి 29 ( మనం న్యూస్ ) :** రాజ్యసభ సభ్యురాలు మరియు భారత ఒలింపిక్ సంఘం (ఐ ఓ ఏ ) అధ్యక్షురాలు పి.టి.ఉష ను అరకు పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ తనూజ రాణి వినయ్ మర్యాదపూర్వకంగా కలిసి ప్రతిభావంతురాలైన క్రీడాకారులను మీ సహకారంతో వారి నైపుణ్యాలను వెలికి తీసుకొని రావాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అరకు ప్రాంతానికి చెందిన గిరిజన యువ అథ్లెట్ గిరిజన పరుగుల రాణి కొర్ర జీవనతన్య ప్రతిభను అంచనా వేసి, ప్రొఫెషనల్ శిక్షణ మరియు అభివృద్ధి కోసం మీ ప్రతిష్ఠాత్మక ఉషా స్కూల్ ఆఫ్ అథ్లెటిక్స్ అకాడమీలో ప్రవేశం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా పి.టి.ఉష తో మన అరుకు ఎంపీ డాక్టర్ తనూజ రాణి వినయ్ మాట్లాడుతూ... భారతీయ మహిళ అథ్లెటిక్స్‌లకు మీరు అందిస్తున్న అగ్రగామి సహకారం మరియు యువ అథ్లెట్‌లను ప్రోత్సహించడంలో మీరు చేస్తున్న కృషి యావత్ యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు ఆదివాసి ఆణిముత్యం చిన్నారి కొర్ర జీవనతన్య ను కేరళ కినాలూర్ కోజికోడ్, లోని తమ యొక్క ఉషా స్కూల్ ఆఫ్ అథ్లెటిక్స్ ప్రవేశం కల్పించి సరైన శాస్త్రీయ ప్రొఫెషనల్ శిక్షణ, పోషకాహారం మరియు మార్గదర్శకత్వం ఇస్తే, ఆమె ప్రపంచ స్థాయి అథ్లెట్‌గా ఎదగగలదని మీ దయగల పరిశీలన మరియు మద్దతుకు నేను కృతజ్ఞురాలినని పి టి ఉష కి విన్నవించారు.చిన్నారి జీవనతన్య ప్రతిభను గుర్తించి తమకు చేరవేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ వచ్చే నెలలో కేరళలో జరిగే అకాడమీ ఎంట్రెన్స్ ఎంపిక పోటీలకుపంపించవలసిందిగా ఆకాంక్షించిన రాజ్యసభ సభ్యురాలు మరియు భారత ఒలింపిక్ సంఘం (ఐ ఓ ఏ) అధ్యక్షురాలు పి.టి.ఉష కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.